
https://srivaddipartipadmakar.org/

శ్రీ మహాగణాధిపతయే నమః | శ్రీ గురుభ్యోనమః | శ్రీ మహాసరస్వత్యైనమః



పూజ్యగురువులు శ్రీ ప్రణవపీఠాధీశులు, అభినవశుక, ప్రవచననిధి

బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గురువుల



దివ్యాశీస్సులతో

శ్రీ సంకష్టహర గణపతి పూజావిధానం

హరిః ఓం | శ్రీ మహాగణాధిపతయే నమః | శ్రీ మహా సరస్వత్యై నమః | శ్రీ గురుభ్యో నమః ||

శ్లో|| శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్ | ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే ||

శ్లో|| సదాశివ సమారంభాం శంకరాచార్య మధ్యమామ్ | పద్మాకరాఖ్య పర్యంతాం వందే గురుపరంపరామ్ ||

శ్లో|| గురవే సర్వ లోకానాం భిషజే భవ రోగిణామ్ | నిధయే సర్వ విద్యానాం దక్షిణామూర్తయే నమః ||

శ్లో|| జ్ఞానానందమయం దేవం నిర్మల స్ఫటికాకృతిమ్ | ఆధారం సర్వ విద్యానాం హయగ్రీవముపాస్మహే ||

శ్లో|| గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః | గురుస్సాక్షాత్ పరం బ్రహ్మ తస్మై శ్రీగురవే నమః ||

మాతృదేవోభవ | పితృదేవోభవ | ఆచార్యదేవోభవ

ముఖ్యసూచన

భక్తుల సౌకర్యార్థం వేదమంత్రములు మరియు శ్లోకములు రెండూ కూడా ఇక్కడ పొందుపరచడమైనది. వేదమంత్రములను గురుముఖతః నేర్చుకున్నవారే చదువుకోవలెను. శ్లోకాలను అందరూ చదువుకోవచ్చును.

మంత్రం - ఓం నమో మహద్భ్యో నమో అర్భకేభ్యో నమో యువభ్యో నమ ఆశినేభ్యః యజామ దేవాన్యది శక్నవామ మమాజ్యాయస్సశ్యం సమావృక్షిదేవాః

మంత్రం - ధ్రువంతే రాజా వరుణో ధ్రువం దేవో బృహస్పతిః ధ్రువంత ఇంద్రశ్చాగ్నిశ్చ రాష్ట్రం ధారయతాం ధ్రువమ్

మంత్రం - ఓం దేవీం వాచమ జనయంత దేవాస్తాం విశ్వరూపాః పశవో వదంతి సానోమంద్రేష మూర్జం దుహానా ధేనుర్వాగస్మాను పసుష్టుతైతు.

అయం ముహూర్త స్సుముహూర్తోఽస్తు ఏతత్ సుముహూర్త కాలే సూర్యాదీనాం నవానాం గ్రహాణాం అత్యంత అనుకూల్య ఫలసిద్ధిరస్తు

శ్లో || అపవిత్రః పవిత్రో వా సర్వావస్థాంగ తోఽపివా | యస్స్మరేత్పుండరీకాక్షం సబాహ్యాభ్యంతరశ్శుచిః ||

పుండరీకాక్ష పుండరీకాక్ష పుండరీకాక్షాయ నమః || (3 సార్లు "పుండరీకాక్ష" అనుచు తల మీద నీళ్ళు చల్లుకోవాలి)

ఆచమనము

1.ఓం కేశవాయ స్వాహా! 2. ఓం నారాయణాయ స్వాహా! 3. ఓం మాధవాయ స్వాహా!

కేశవ నామములు:-

4. ఓం గోవిందాయ నమః	11. ఓం పద్మనాభాయ నమః	18. ఓం అధోక్షజాయ నమః
5. ఓం విష్ణవే నమః	12. ఓం దామోదరాయ నమః	19. ఓం నారసింహాయ నమః
6. ఓం మధుసూదనాయ నమః	13. ఓం సంకర్షణాయ నమః	20. ఓం అచ్యుతాయ నమః
7. ఓం త్రివిక్రమాయ నమః	14. ఓం వాసుదేవాయ నమః	21. ఓం జనార్దనాయ నమః
8. ఓం వామనాయ నమః	15. ఓం ప్రద్యుమ్నాయ నమః	22. ఓం ఉపేంద్రాయ నమః
9. ఓం శ్రీధరాయ నమః	16. ఓం అనిరుద్ధాయ నమః	23. ఓం హరయే నమః
10. ఓం హృషీకేశాయ నమః	17. ఓం పురుషోత్తమాయ నమః	24. ఓం శ్రీ కృష్ణాయ నమః

ఆసన మంత్రస్య

ఆసన మంత్రస్య, పృథివ్యాః మేరుపృష్ఠ ఋషిః - కూర్మోదేవతా - సుతలం ఛందః ఆసనే వినియోగః - ఓం కూర్మాసనాయ నమః - ఓం అనంతాసనాయ నమః.

భూతోచ్చాటనము / భూశుద్ధి

శ్లో|| ఉత్తిష్ఠంతు భూతపిశాచాః ఏతే భూమిభారకాః | ఏతేషామవిరోధేన బ్రహ్మకర్మ సమారభే |

ప్రాణాయామము

మంత్రం - ఓం భూః | ఓం భువః | ఓగ్ం సువః | ఓం మహః | ఓం జనః | ఓం తపః | ఓగ్ం సత్యం|

ఓం తత్సవితుర్వరేణ్యం | భర్గోదేవస్య ధీమహి | ధియోయోనః ప్రచోదయాత్ || ఓమాపోజ్యోతీ రసోఽ మృతం బ్రహ్మ భూర్భువస్సువరోమ్ ||

ఘంటానాదము

శ్లో|| ఆగమార్థంతు దేవానాం గమనార్థంతు రక్షసామ్ | కురు ఘంటారవం తత్ర దేవతాహ్వాన లాంఛనమ్ ||

దీపారాధనము

మంత్రం - ఓం ఉద్దీప్యస్వ జాతవేదోపఘ్నం నిర్ఋతిం మమ ప్రశూగ్ శ్చమహ్యమావహ జీవనంచ దిశోదిశ

శ్లో || సాజ్యం త్రివర్తి సంయుక్తం వహ్నినా యోజితం ప్రియమ్ | గృహాణ మంగళం దీపం త్రైలోక్య తిమిరాపహమ్ ||

[దీపం వెలిగించి నమస్కరిస్తూ, గంధము, పుష్పము, అక్షతలు సమర్పించాలి.]

సంకల్పము

మమ ఉపాత్తదురితక్షయద్వారా శ్రీపరమేశ్వర ముద్దిశ్య శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం శుభే శోభనే ముహూర్తే శ్రీమహావిష్ణోరాజ్ఞయా ప్రవర్తమానస్య అద్యబ్రహ్మణః ద్వితీయ పరార్ధే శ్వేతవరాహ కల్పే వైవస్వతమన్వంతరే, అష్టావింశతితమే కలియుగే, ప్రథమపాదే, జంబూద్వీపే, భరతవర్షే, భరతఖండే, మేరోః దక్షిణ దిగ్భాగే, శ్రీశైలస్య ఈశాన్య/వాయవ్య ప్రదేశే, కృష్ణా

గోదావరీ మధ్యదేశే (తాము ఉన్న ప్రదేశము "శ్రీశైలమునకు" ఏ దిక్కున ఉన్నదో – ఉదా॥ ఈశాన్య ప్రదేశే (కోస్తా జిల్లాలవారు) వాయవ్య ప్రదేశే (హైదరాబాదు ప్రాంతం వారు), నదులను వారి వారి ప్రాంతములను బట్టి మార్చుకోవలెను, సముద్రం వద్ద ఉన్నవారు ఉదా॥ మద్రాసు, విశాఖపట్నం, కాకినాడ వాస్తవ్యులు సాగరతీరే అని చెప్పుకుంటే సరిపోతుంది) శ్రీ మహాలక్ష్మీ నివాస గృహే, సమస్త దేవతా బ్రాహ్మణ హరిహర గురుచరణసన్నిధౌ, అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన (జరుగుతున్న సంవత్సరం, ఆయనము, ఋతువు, నెల, పక్షము, తిథి, వారము చెప్పవలెను.) ప్రభవాది షష్టి సంవత్సరాణాం మధ్యే స్వస్తి శ్రీ ..... నామ సంవత్సరే, ... అయనే ... ఋతౌ... మాసే ... పక్షే ...తిథౌ) .....వాసరే శుభ వాసరే శుభ నక్షత్రే శుభయోగే, శుభకరణే ఏవం గుణ విశేషణ విశిష్టాయాం అస్యాం శుభతిథౌ అస్మాకం సహకుటుంబానాం, క్షేమ స్థైర్య ధైర్య వీర్య విజయ అభయ ఆయుః ఆరోగ్య ఐశ్వర్య అభివృద్ధ్యర్థం, ధర్మ అర్థ కామ మోక్ష చతుర్విధ ఫల పురుషార్థ సిద్ధ్యర్థం, సమస్త కార్య విఘ్ననివారణార్థం, మాసే మాసే ప్రయుక్త శ్రీ సంకష్ట హర గణపతి దేవతాం ఉద్దిశ్య, శ్రీ సంకష్ట హర గణపతి దేవతా ప్రీత్యర్థం, శ్రీ సంకష్ట హర గణపతి వ్రతం అహం కరిష్యే॥ ఆదౌ నిర్విఘ్న పరిసమాప్త్యర్థం గణాధిపతిపూజాం కరిష్యే, తదంగ కలశారాధనం కరిష్యే. కలశే గంధ పుష్పాక్షతైరభ్యర్చ్య

శ్లో ॥ కలశస్యముఖే విష్ణుః కంఠే రుద్రస్సమాశ్రితః | మూలే తత్రస్థితో బ్రహ్మా మధ్యేమాతృగణాస్స్మృతాః ॥
కుక్షౌతు సాగరాస్సర్వే సప్తద్వీపా వసుంధరా | ఋగ్వేదోఽథయజుర్వేద స్సామవేదోహ్యధర్వణః |
అంగైశ్చసహితాస్సర్వే కలశాంబు సమాశ్రితాః ॥

మంత్రం - ఓం ఆకలశేషుధావతి పవిత్రే పరిషిచ్యతే | ఉక్థైర్యజ్ఞేషు వర్ధతే ॥
ఆపోవా ఇదగ్ం సర్వం విశ్వా భూతాన్యాపః ప్రాణావా ఆపః పశవ ఆపోన్నమాపోమృత మాపస్పరిమాడాపో
విరాడాపస్స్వరాడా పశ్ఛందాగ్ం స్యాపో జ్యోతీగ్ం ష్యాపో యజూగ్ం ష్యాపస్సత్యమాప స్సర్వాదేవతా ఆపో భూర్భువస్సువరాప ఓం..

శ్లో ॥ గంగేచ యమునే కృష్ణే, గోదావరి సరస్వతి | నర్మదే సింధు కావే ! జలేస్మిన్ సన్నిధిం కురు ॥
ఆయాంతు దేవ పూజార్థం మమ దురిత క్షయకారకాః
కలశోదకేన పూజాద్రవ్యాణి సంప్రోక్ష్య, దేవం సంప్రోక్ష్య, ఆత్మానంచ సంప్రోక్ష్య.

గణపతి షోడశోపచార పూజ

ఆదౌ నిర్విఘ్న పరిసమాప్త్యర్థం యావచ్ఛక్తి ధ్యానావాహనాది షోడశోపచార శ్రీ సంకష్టహర గణపతి పూజాం కరిష్యే (పసుపు గణపతి పూజ)

శ్రీ సంకష్టహర గణపతి షోడశోపచార పూజ నామాలు

1.ఓం సుముఖాయ నమః - ధ్యాయామి

2.ఓం ఏకదంతాయ నమః - ఆవాహయామి

3.ఓం కపిలాయ నమః - ఆసనం సమర్పయామి

4.ఓం గజకర్ణికాయ నమః - పాద్యం సమర్పయామి

5.ఓం లంబోదరాయ నమః - అర్ఘ్యం సమర్పయామి

6.ఓం వికటాయ నమః - ఆచమనీయం సమర్పయామి

7.ఓం విఘ్నరాజాయ నమః - స్నానం సమర్పయామి

8.ఓం గణాధిపాయ నమః - వస్త్ర యుగ్మం సమర్పయామి

9.ఓం ధూమకేతవే నమః - యజ్ఞోపవీతం సమర్పయామి

10.ఓం గణాధ్యక్షాయ నమః - గంధం సమర్పయామి

11.ఓం ఫాలచంద్రాయ నమః - పుష్పైః పూజయామి

12.ఓం గజాననాయ నమః - ధూపమాఘ్రాపయామి

13.ఓం వక్రతుండాయ నమః - దీపం దర్శయామి

14.ఓం శూర్పకర్ణాయ నమః - నైవేద్యం సమర్పయామి

15.ఓం హేరంబాయ నమః - తాంబూలం సమర్పయామి

16.ఓం స్కందపూర్వజాయ నమః - నీరాజనం సమర్పయామి

ఓం సర్వసిద్ధిప్రదాయ నమః - మంత్రపుష్పం సమర్పయామి

ప్రాణప్రతిష్ఠ (గణపతి విగ్రహానికి లేదా పటానికి)

మంత్రం - ఓం అసునీతే పునరస్మాసు చక్షుః పునఃప్రాణమిహనోధేహి భోగం జ్యోక్పశ్యేమసూర్యముచ్చరంతమనుమతేమృడయానస్వస్తి అమృతం వై ప్రాణా అమృతమాపఃప్రాణానేవ యథా స్థానముపహ్వయతే

శ్లో ॥ ఏకదంతం మహాకాయం తప్తకాంచన సన్నిభమ్ | లంబోదరం విశాలాక్షం వందేఽహం గణానాయకమ్ ॥

శ్రీ సంకష్టహర గణపతయే నమః | స్థిరో భవ వరదో భవ | సుముఖో భవ సుప్రసన్నో భవ | స్థిరాసనం కురు ॥

ధ్యానము

శ్లో ॥ ముంజకృష్ణాజినధరం నాగయజ్ఞోపవీతకం | బాలేందు కళికామౌళిం వందేహం గణనాయకం ॥

శ్రీ సంకష్టహర గణపతయే నమః ధ్యాయామి. ధ్యానం సమర్పయామి.

ఆసనము

శ్లో ॥ సర్వవిఘ్నహరం దేవం సర్వవిఘ్నవివర్జితం | మూషకోత్తమమారుహ్య దేవాసుర మహాహవే ॥

శ్రీ సంకష్టహర గణపతయే నమః ఆవాహయామి. ఆసనం సమర్పయామి.

పాద్యము

శ్లో ॥ యోద్ధుకామం మహాబాహుం వందేహం గణనాయకం | అంబికాహృదయానందం మాతృకాపరివేష్టితం ॥

శ్రీ సంకష్టహర గణపతయే నమః పాదయోః పాద్యం సమర్పయామి.

అర్ఘ్యము

శ్లో ॥ భక్త (క్రి) ప్రియం మదోన్మత్తం వందేహం గణనాయకం | చిత్రరత్నవిచిత్రాంగం చిత్రమాలావిభూషణం ॥

శ్రీ సంకష్టహర గణపతయే నమః హస్తయోరర్ఘ్యం సమర్పయామి.

ఆచమనీయము

శ్లో ॥ కామరూపధరం దేవం వందేహం గణనాయకం | గజవక్త్రం సురశ్రేష్ఠం చారుకర్ణవిభూషితం ॥

శ్రీ సంకష్టహర గణపతయే నమః ముఖే శుద్ధ ఆచమనీయం సమర్పయామి.

ఔపచారిక స్నానము

మంత్రం -ఓం ఆపో హిష్ఠా మయోభువస్తా న ఊర్జే దధాతన మహేరణాయ చక్షసే

యో వశ్శివ తమో రసస్తస్య భాజయతేహనః ఉశతీరివ మాతరః

తస్మా అరంగమామవో యస్య క్షయాయ జిన్వథ ఆపో జన యథాచనః

శ్లో ॥ పాశాంకుశధరం దేవం వందేహం గణనాయకం | యక్షకిన్నరగంధర్వైః సిద్ధవిద్యాధరైస్సదా ॥

శ్రీ సంకష్టహర గణపతయే నమః శుద్ధోదక స్నానం సమర్పయామి, స్నానానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి

పంచామృతస్నానము

పంచామృతాలు ఉంటే గణపతిని ఈ క్రింది విధముగా అభిషేకం చేయవలెను.

తపన తాడన దోష నివృత్యర్థం పంచామృత మంత్రైః ప్రతిమాశోధనం కరిష్యే

శ్లో ॥ పయోదధి ఘృతం చైవ మధు చ శర్కరాన్వితమ్ । పంచామృతం మయాఽఽనీతం స్నానార్థం ప్రతిగృహ్యతామ్ ॥

మంత్రములు-

క్షీరం(పాలు) – ఓం ఆప్యాయస్వ సమేతు తే విశ్వతస్సోమ వృష్ణియమ్ | భవా వాజస్య సంగథే ||

దధి (పెరుగు)– ఓం దధిక్రావ్ణో అకారిషం జిష్ణోరశ్వస్య వాజినః | సురభి నో ముఖా కరత్ప్రాణ ఆయూగ్ంషి తారిషత్ ||

ఆజ్యం (నెయ్యి) – ఓం శుక్రమసి జ్యోతిరసి తేజోసి దేవోవస్సవితోత్పునా-త్వచ్ఛిద్రేణ పవిత్రేణ వసోస్సూర్యస్య రశ్మిభిః |

మధు (తేనె) – ఓం మధువాతా ఋతాయతే మధుక్షరన్తి సింధవః | మాధ్వీర్నః సన్త్వోషధీః | మధు నక్తముతోషసి మధుమత్పార్థివగ్ం రజః |

మధుద్యౌరస్తు నః పితా | మధుమాన్నో వనస్పతిర్మధుమాగ్ం అస్తు సూర్యః | మాధ్వీర్గావో భవన్తు నః |

శర్కర (పంచదార) – ఓం స్వాదుః పవస్వ దివ్యాయ జన్మనే | స్వాదురింద్రాయ సుహవీతు నామ్నే |

స్వాదుర్మిత్రాయ వరుణాయ వాయవే | బృహస్పతయే మధుమాగ్ం అదాభ్యః |

ఫలోదకం – ఓం యాః ఫలినీర్యా అఫలా అపుష్పాయాశ్చ పుష్పిణీః | బృహస్పతి ప్రసూతాస్తానో ముఞ్చన్త్వగ్ం హసః ||

శుద్ధోదకం (నీళ్ళు) – ఓం ఆపో హిష్ఠా మయోభువస్తా న ఊర్జే దధాతన | మహేరణాయ చక్షసే | యో వ శ్శివతమో రసస్తస్య భాజయతే హనః | ఉశతీరివ మాతరః | తస్మా అరఙ్గమామవో యస్య క్షయాయ జిన్వథ | ఆపో జనయథా చ

వస్త్రము

మంత్రం - ఓం అభివస్త్రాసువసనాన్యర్ షాభిధేనూ స్సుదుఘాఃపూయమానః

అభిచంద్రా భర్తవేనో హిరణ్యాభ్యశ్వాన్ రథినో దేవసోమ

శ్లో ॥ రక్తవర్ణం వస్త్రయుగ్మం దేవానాం చ సుమంగళం | గృహాణేశ్వర సర్వజ్ఞ లంబోదర శివాత్మజ ॥

శ్రీ సంకష్టహర గణపతయే నమః వస్త్రార్థం అక్షతాన్ సమర్పయామి

యజ్ఞోపవీతము

మంత్రం - ఓం యజ్ఞోపవీతం పరమం పవిత్రం ప్రజాపతేర్యత్సహజం పురస్తాత్ .

ఆయుష్యమగ్ర్యం ప్రతి ముంచ శుభ్రం యజ్ఞోపవీతం బలమస్తు తేజః.

శ్లో ॥ వినాయకం నమస్తుభ్యం నమః పరశుధారిణే | ఉపవీతం గృహాణేదం సంకటం మే నివారయ ॥

శ్రీ సంకష్టహర గణపతయే నమః యజ్ఞోపవీతార్థం అక్షతాన్ సమర్పయామి

గంధము

మంత్రం - ఓం గంధద్వారాం దురాధర్షాం నిత్యపుష్టాంకరీషిణీం .

ఈశ్వరీగ్ం సర్వభూతానాం తామిహోపహ్వయే శ్రియం

శ్లో ॥ ఈశపుత్ర నమస్తుభ్యం నమో మూషికవాహన | చందనం గృహ్యతాం దేవ సంకటం మే నివారయ ॥

శ్రీ సంకష్టహర గణపతయే నమః శ్రీ గంధాన్ ధారయామి

అలంకరణము

మంత్రం - ఆయనే తే పరాయణే దూర్వారోహంతు పుష్పిణీః

హ్రదాశ్చ పుండరీకాణి సముద్రస్య గృహాఇమే

శ్రీమహా గణాధిపతయే నమః. అలంకరణార్థం అక్షతాన్ సమర్పయామి. అక్షతైః పూజయామి. పుష్పైః పూజయామి.

ఓం సుముఖాయ నమః. ఓం ఏకదంతాయ నమః. ఓం కపిలాయ నమః.

ఓం గజకర్ణకాయ నమః. ఓం లంబోదరాయ నమః. ఓం వికటాయ నమః.

ఓం విఘ్నరాజాయ నమః. ఓం గణాధిపాయ నమః. ఓం ధూమకేతవే నమః.

ఓం గణాధ్యక్షాయ నమః. ఓం ఫాలచంద్రాయ నమః. ఓం గజాననాయ నమః.

ఓం వక్రతుండాయ నమః. ఓం శూర్పకర్ణాయ నమః. ఓం హేరంబాయ నమః.

ఓం స్కంద పూర్వజాయ నమః. ఓం శ్రీ మహాగణాధిపతయే నమః. నానావిధ పరిమళ పత్రపుష్పాణి సమర్పయామి.

అంగపూజ

గణపతికి గరిక పూజ చాలా ఇష్టం. దూర్వాయుగ్మములతో (గరికతో) కింది విధంగా పూజించవలెను.

ఓం పార్వతీనందనాయ నమః | పాదౌ పూజయామి (పాదములను) |

ఓం గణేశాయ నమః | గుల్ఫౌ పూజయామి (చీలమండను) |

ఓం జగద్ధాత్రే నమః | జంఘే పూజయామి (మోకాలుక్రింద) |

ఓం జగద్వల్లభాయ నమః | జానునీ పూజయామి (మోకాలు చిప్ప) |

ఓం ఉమాపుత్రాయ నమః | ఊరూ పూజయామి (తొడలను) |

ఓం వికటాయ నమః | కటిం పూజయామి (నడుమును పూజింపవలెను) |

ఓం గుహాగ్రజాయ నమః | గుహ్యం పూజయామి (మర్మ స్థానములను) |

ఓం మహత్తమాయ నమః | మేఢ్రం పూజయామి (మర్మావయవ స్థానములను)

ఓం నాథాయ నమః | నాభిం పూజయామి (బొడ్డును) |

ఓం ఉత్తమాయ నమః | ఉదరం పూజయామి (పొట్టను) |

ఓం వినాయకాయనమః | వక్షఃస్థలం పూజయామి (ఛాతిని) |

ఓం పాశచ్ఛిదేనమః | పార్శ్వే పూజయామి (పక్కలను) |

ఓం హేరంబాయ నమః | హృదయం పూజయామి (హృదయము) |

ఓం కపిలాయనమః | కంఠం పూజయామి (కంఠమును) |

ఓం స్కందాగ్రజాయ నమః | స్కంధౌ పూజయామి (భుజములను) |

ఓం హరసుతాయ నమః | హస్తాన్ పూజయామి (చేతులను) |

ఓం బ్రహ్మచారిణే నమః | బాహూన్ పూజయామి (బాహువులను) |

ఓం సుముఖాయ నమః | ముఖం పూజయామి (ముఖమును) |

ఓం ఏకదంతాయ నమః | దంతౌ పూజయామి (దంతములను) |

ఓం విఘ్ననేత్రే నమః | నేత్రే పూజయామి (కన్నులను) |

ఓం శూర్పకర్ణాయనమః | కర్ణౌ పూజయామి (చెవులను) |

ఓం ఫాలచంద్రాయనమః | ఫాలం పూజయామి (నుదురును) |

ఓం నాగాభరణాయనమః | నాసికాం పూజయామి (ముక్కును) |

ఓం చిరంతనాయ నమః | చుబుకం పూజయామి (గడ్డము క్రింది భాగమును) |

ఓం స్థూలోష్ఠాయ నమః | ఓష్ఠౌ పూజయామి (పై పెదవిని) |

ఓం గళన్మదాయ నమః | గండే పూజయామి (గండమును) |

ఓం కపిలాయ నమః | కచాన్ పూజయామి (తల వెండ్రుకలను) |

ఓం శివప్రియాయై నమః | శిరః పూజయామి (శిరస్సును) |

ఓం సర్వమంగళాసుతాయ నమః | సర్వాణ్యంగాని పూజయామి (సర్వ అవయవములను)

గణేశ అష్టోత్తర శతనామావళి పూజ

ఓం గజాననాయ నమః |

ఓం గణాధ్యక్షాయ నమః |

ఓం విఘ్నరాజాయ నమః |

ఓం వినాయకాయ నమః |

ఓం ద్వైమాతురాయ నమః |

ఓం ద్విముఖాయ నమః |

ఓం ప్రముఖాయ నమః |

ఓం సుముఖాయ నమః |

ఓం కృతినే నమః |

ఓం సుప్రదీపాయ నమః | 10

ఓం సుఖనిధయే నమః |

ఓం సురాధ్యక్షాయ నమః |

ఓం సురారిఘ్నాయ నమః |

ఓం మహాగణపతయే నమః |

ఓం మాన్యాయ నమః |

ఓం మహాకాలాయ నమః |

ఓం మహాబలాయ నమః |

ఓం హేరంబాయ నమః |

ఓం లంబజఠరాయ నమః |

ఓం హ్రస్వగ్రీవాయ నమః | 20

ఓం మహోదరాయ నమః |

ఓం మదోత్కటాయ నమః |

ఓం మహావీరాయ నమః |

ఓం మంత్రిణే నమః |

ఓం మంగళస్వరాయ నమః |

ఓం ప్రమథాయ నమః |

ఓం ప్రథమాయ నమః |

ఓం ప్రాజ్ఞాయ నమః |

ఓం విఘ్నకర్త్రే నమః |

ఓం విఘ్నహంత్రే నమః | 30

ఓం విశ్వనేత్రే నమః |

ఓం విరాట్పతయే నమః |

ఓం శ్రీపతయే నమః |

ఓం వాక్పతయే నమః |

ఓం శృంగారిణే నమః |

ఓం ఆశ్రిత వత్సలాయ నమః |

ఓం శివప్రియాయ నమః |

ఓం శీఘ్రకారిణే నమః |

ఓం శాశ్వతాయ నమః |

ఓం బలాయ నమః | 40

ఓం బలోత్థితాయ నమః |

ఓం భవాత్మజాయ నమః |

ఓం పురాణపురుషాయ నమః |

ఓం పూష్ణే నమః |

ఓం పుష్కరోత్సిప్త వారిణే నమః |

ఓం అగ్రగణ్యాయ నమః |

ఓం అగ్రపూజ్యాయ నమః |

ఓం అగ్రగామినే నమః |

ఓం మంత్రకృతే నమః |

ఓం చామీకర ప్రభాయ నమః | 50

ఓం సర్వాయ నమః |

ఓం సర్వోపాస్యాయ నమః |

ఓం సర్వకర్త్రే నమః |

ఓం సర్వనేత్రే నమః |

ఓం సర్వసిద్ధి ప్రదాయ నమః |

ఓం సర్వసిద్ధయే నమః |

ఓం పంచహస్తాయ నమః |

ఓం పార్వతీనందనాయ నమః |

ఓం ప్రభవే నమః |

ఓం కుమార గురవే నమః | 60

ఓం అక్షోభ్యాయ నమః |

ఓం కుంజరాసుర భంజనాయ నమః |

ఓం ప్రమోదాయ నమః |

ఓం మోదకప్రియాయ నమః |

ఓం కాంతిమతే నమః |

ఓం ధృతిమతే నమః |

ఓం కామినే నమః |

ఓం కపిత్థవనప్రియాయ నమః |

ఓం బ్రహ్మచారిణే నమః |

ఓం బ్రహ్మరూపిణే నమః | 70

ఓం బ్రహ్మవిద్యాది దానభువే నమః |

ఓం జిష్ణవే నమః |

ఓం విష్ణుప్రియాయ నమః |

ఓం భక్త జీవితాయ నమః |

ఓం జిత మన్మథాయ నమః |

ఓం ఐశ్వర్య కారణాయ నమః |

ఓం జ్యాయసే నమః |

ఓం యక్షకిన్నర సేవితాయ నమః |

ఓం గంగా సుతాయ నమః |

ఓం గణాధీశాయ నమః | 80

ఓం గంభీర నినదాయ నమః |

ఓం వటవే నమః |

ఓం అభీష్ట వరదాయినే నమః |

ఓం జ్యోతిషే నమః |

ఓం భక్త నిధయే నమః |

ఓం భావగమ్యాయ నమః |

ఓం మంగళ ప్రదాయ నమః |

ఓం అవ్యక్తాయ నమః |

ఓం అప్రాకృత పరాక్రమాయ నమః |

ఓం సత్యధర్మిణే నమః | 90

ఓం సఖయే నమః |

ఓం సరసాంబునిధయే నమః |

ఓం మహేశాయ నమః |

ఓం దివ్యాంగాయ నమః |

ఓం మణికింకిణీమేఖలాయ నమః |

ఓం సమస్తదేవతామూర్తయే నమః |

ఓం సహిష్ణవే నమః |

ఓం సతతోత్థితాయ నమః |

ఓం విఘాత కారిణే నమః |

ఓం విశ్వదృశే నమః | 100

ఓం విశ్వరక్షాకృతే నమః |

ఓం కళ్యాణ గురవే నమః |

ఓం ఉన్మత్త వేషాయ నమః |

ఓం అపరాజితే నమః |

ఓం సమస్త జగదాధారాయ నమః |

ఓం సర్వైశ్వర్యప్రదాయ నమః |

ఓం ఆక్రాంత చిదచిత్ప్రభవే నమః |

ఓం శ్రీ విఘ్నేశ్వరాయ నమః | 108

అష్టోత్తర శతనామ పూజాం సమర్పయామి || నానావిధపరిమళపత్రపుష్పాణి సమర్పయామి ||

ధూపము

శ్లో॥ దశాంగం గుగ్గులోపేతం సుగంధం సుమనోహరమ్ । ధూపం దాస్యామి తే దేవ! గృహాణ వరదో భవ ॥

శ్రీ సంకష్టహర గణపతయే నమః ధూపమాఘ్రాపయామి

దీపము

శ్లో ॥ భో దీప! బ్రహ్మరూపేణ సర్వేషాం హృది సంస్థిత । అతస్త్వాం స్థాపయామ్యద్య మదజ్ఞానం అపాకురు ॥

శ్రీ సంకష్టహర గణపతయే నమః దీపం దర్శయామి... శ్రీ సంకష్టహర గణపతయే నమః ధూపదీపానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి...

నైవేద్యము

మంత్రం - ఓం భూర్భువస్సువః తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్యధీమహి ధియోయోనః ప్రచోదయాత్

ఓం సత్యంత్వర్తేన పరిషించామి అమృతమస్తు అమృతో పస్తరణమసి

ఓం ప్రాణాయస్వాహా ఓం అపానాయస్వాహా ఓం వ్యానాయ స్వాహా

ఓం ఉదానాయ స్వాహా ఓం సమానాయ స్వాహా మధ్యే మధ్యే పానీయం సమర్పయామి

అమృతాపి ధానమసి.

శ్లో ॥ యో దేవః సవితాస్మాకం ధియోధర్మాది గోచరాః । ప్రేరయేత్ తస్య యద్భర్గః తద్వరేణ్యం ఉపాస్మహే ॥

ఉత్తరాపోశనం సమర్పయామి, హస్తౌ ప్రక్షాళయామి, పాదౌ ప్రక్షాళయామి, శుద్ధ ఆచమనీయం సమర్పయామి.

శ్రీ సంకష్టహర గణపతయే నమః...గుడ సహిత మధుర ఫలం నివేదయామి...

తాంబూలము

శ్లో ॥ పూగీఫలైస్స కర్పూరైర్నాగవల్లీ దళైర్యుతమ్ । ముక్తాచూర్ణ సమాయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతామ్ ॥

శ్రీ సంకష్టహర గణపతయేనమః తాంబూలం సమర్పయామి . తాంబూల చర్వణానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి

కర్పూర నీరాజనము

మంత్రం - ఓం సమ్రాజంచవిరాజంచాభి శ్రీర్యాచనోగృహే లక్ష్మీరాష్ట్రస్యయాముఖేతయా మాసగ్ం సృజామసి.

శ్లో ॥ మంగళం విఘ్నరాజాయ మంగళం హరసూనవే । మంగళం శూర్పకర్ణాయ ఏకదంతాయ మంగళమ్ ॥

శ్రీ సంకష్టహర గణపతయేనమః . కర్పూర ఆనంద మంగళ దివ్యనీరాజనం దర్శయామి .

నీరాజనానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి.

మంత్ర పుష్పము

శ్లో ॥ సుముఖశ్చైక దంతశ్చ కపిలో గజకర్ణకః । లంబోదరశ్చ వికటో విఘ్నరాజో గణాధిపః ॥

ధూమకేతుర్గణాధ్యక్షః ఫాలచంద్రో గజాననః । వక్రతుండ శ్శూర్పకర్ణోహేరంబస్కంద పూర్వజః ॥

షోడశైతాని నామాని యః పఠేచ్ఛృణుయాదపి . విద్యారంభే వివాహేచ ప్రవేశే నిర్గమేతథా .

సంగ్రామే సర్వకార్యేషు విఘ్నస్తస్య నజాయతే.

మంత్రం - ఓం తత్పురుషాయ విద్మహే వక్రతుండాయ ధీమహి తన్నోదంతిః ప్రచోదయాత్

శ్రీ సంకష్టహర గణపతయే నమః . దివ్యసువర్ణ మంత్రపుష్పం సమర్పయామి ..

ప్రదక్షిణము

శ్లో ॥ యానికానిచ పాపాని జన్మాంతర కృతానిచ । తానితాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదేపదే ॥

శ్లో ॥ పాపోహం పాప కర్మాహం పాపాత్మా పాపసంభవః । త్రాహిమాం కృపయా దేవ శరణాగతవత్సల ॥

శ్లో ॥ అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ । తస్మాత్కారుణ్య భావేన రక్ష రక్ష జనార్దన ॥

అక్షతలు చేతిలో తీసుకొని కథ వినాలి.

సంకష్టహర చతుర్థీ కథా ప్రారంభము

భృగుమహర్షి సోమకాంతుడు అనబడే మహారాజునకు, గణేశ మాహాత్మ్యమును "గణేశపురాణము" అనే పేరుతో అందించాడు. పూర్వం మధ్యదేశమున సహస్రాఖ్యపురమును శూరసేనుడనే మహారాజు పరిపాలిస్తుండేవాడు. అతడు పరమధర్మాత్ముడు. వేదవేదాంగ పారంగతుడు, దాత, చతురంగబలోపేతుడు. దేవబ్రాహ్మణభక్తి గలవాడు. ఒకరోజు ఆ రాజు మంత్రులతో, భటులతో రాజ్య కార్యక్రమాల గురించి చర్చిస్తుండగా ఒక దివ్యవిమానం దేదీప్యమైనకాంతితో వెలుగుతూ, దివ్యపురుషులతో, ఆకాశంలో ఎగురుతూ కనబడింది. ఆ విమానం ఎక్కడికి వెడుతోందో తెలుసుకోమని రాజు భటులను ఆజ్ఞాపించాడు. అంతలోనే ఒక కుష్ఠవ్యాధిగ్రస్థుడి దృష్టి పడినంత మాత్రాన ఆ విమానం నేలకూలిపోవడం చూసి భటులు శూరసేన మహారాజుగారికి తెలియచేసారు. వెంటనే మహారాజు మంత్రులతో కలిసి ఆ విమాన సమీపమునకు వెళ్ళాడు. అక్కడ దేవేంద్రుడు కనబడ్డాడు. అతడిని చూసి, వాహనములో నుండి దిగి భక్తితో నమస్కరించి ఇలా ప్రశ్నించాడు.

ఓ దేవేంద్రా! మానవులకు మీ దర్శనం అత్యంత దుర్లభం. మీ దర్శనంచే మా రాజ్యం, మా పితరులు, సంపదలు పవిత్రులయ్యారు. మీరు ఎక్కడ నుండి వెడుతున్నా ? ఈ దివ్యవిమానం ఎందుకు కూలిపోయింది? అని అడిగాడు. అందుకు ఇంద్రుడు, ఓ రాజా! నారదముని నాకు చెప్పిన గొప్ప ఆశ్చర్య విషయమును చెపుతున్నాను. భూలోకములో భృశుండి అనే గొప్ప తపస్వి, గణపతి జపం చేస్తూ గణపతి అనుగ్రహముతో సాక్షాత్ గణపతి స్వరూపమునే పొందాడు. ఆయన ఈ రాజ్యంలోనే ఒక ఆశ్రమంలో ఉన్నాడు. గణేశ సారూప్యమును పొందిన భృశుండిముని దర్శనం చేసుకుని నమస్కరించి దేవలోకానికి బయలుదేరగా కుష్ఠవ్యాధిగ్ర , పాపాత్ముడైన ఒక వ్యక్తి దృష్టి పడి ఈ విమానం నేలకూలింది. ఆ వ్యక్తి ఉండగా ఈ విమానం పైకి వెళ్ళదు అని చెప్పాడు. శూరసేనుడు ఆ భృశుండి ఎవరు? ఈ కుష్ఠవ్యాధిగ్రస్థుడు ఎవరు? ఈ విమానం పైకి ఎగరాలంటే మేము ఏమి చెయాలి? ఇవన్నీ మాపై దయవుంచి తెలియచేయమని ఇంద్రుడిని కోరాడు.

ఇంద్రుడు, భృశుండి ముని వృత్తాంతం ఈ విధంగా చెప్పాడు. పూర్వం దండకారణ్యంలో కైవర్తుడు అనబడే అత్యంత క్రూరుడైనవాడు ఒకడు ఉండేవాడు. అరణ్యంలో భార్యతో కలసి ధనం కోసం ఎందరినో క్రూరంగా చంపాడు. ఇలా ఉండగా ఒకనాడు ఒక మృగాన్ని వేటాడుతూ చాలాదూరం వెళ్ళాడు. అలసిపోయి దాహంతో కుంటుకుంటూ ఒక తీర్థంలో స్నానం చేసాడు. ఆ తీర్థమే గణేశ తీర్థం. ఆ తరువాత దారిమధ్యలో ముద్గలమహర్షి కనబడ్డాడు. ఆ కిరాతకుడు కత్తిని తీసి ఆయన మీదకు

ఎత్తబోగా, ఆ కత్తి కింద పడిపోయింది. అప్పుడు వాడు ఆ మహర్షి కాంతిని చూసి ముగ్ధుడై ఆయన కాళ్ళకు మొక్కాడు. అతని బుద్ధి అంతా మారి, తాను చేసిన దుష్టకార్యములన్నీ గుర్తుచేసుకుని పశ్చాత్తాపంతో ఇలా ప్రార్థించాడు. ఓ మునీ! గణేశ తీర్థస్నాన ప్రభావమో, మీ దర్శనభాగ్యం వలననో నాకు జ్ఞానవైరాగ్యములు కలిగాయి, నన్ను ఉద్ధరించండి అని ప్రార్థించాడు. అప్పుడు ముద్గలముని, ఓ కైవర్తా! నువ్వు చేసిన పాపకార్యాలకు ప్రాయశ్చిత్తం లేదు. కానీ నీకు గణేశనామజపమును ఉపదేశిస్తున్నాను అన్నాడు. అప్పుడు ఆ కిరాతుడు భక్తిశ్రద్ధలతో గణేశరూపాన్ని ధ్యానిస్తూ, నామాన్ని జపిస్తూ ఉండగా, భ్రూమధ్యము నుండి శుండము (తొండము) మొలచింది. అందువల్ల అతనికి భృశుండి అని పేరు వచ్చింది. భూలోకంలో సారూప్యమును (భగవంతుని రూపం) పొందడం సాధ్యం కాదు. అలా నామజపం చేసి గణేశరూపాన్నే పొందాడు ఆ భృశుండి ముని. ఇక ఈ కుష్ఠరోగి కథ విను.

ఈ కుష్ఠరోగి దృష్టి పడడం వలననే ఈ విమానం కూలింది. ఈ కుష్ఠరోగి పూర్వజన్మలో చెడు అలవాట్లు, దుష్టసంగతుల వలన అత్యంత క్రూరుడై తల్లిదండ్రులను, భార్యను చంపి వేశ్యాలోలుడై మరణించి ఈ జన్మలో కుష్ఠవ్యాధిని పొందాడు. ఈ దివ్యవిమానం కదలాలంటే ఎవరైనా మీ రాజ్యంలో ఒకసారి సంకష్టహర చతుర్థీ వ్రతాన్ని ఆచరించి వారి పుణ్యఫలం ధారపోయాలి అని ఇంద్రుడు రాజుకు తెలియజేసాడు. వెంటనే రాజ్యం అంతా గాలించగా, తెలియకుండానే ఒక వృద్ధవేశ్య కృష్ణపక్ష చతుర్థి నాడు ఉపవాసం ఉండి, రాత్రి చంద్రోదయం అయ్యాక గణపతికి నమస్కరించి మరణించింది. తెలియకుండా సంకష్టహర చతుర్థి నాడు ఉపవాసం ఉండి చంద్ర దర్శనం చేసుకున్న పుణ్యము చేత ఆవిడ పాపాలు తొలగిపోయాయి. ఆవిడని గణేశలోకానికి తీసుకొనివెళ్ళడానికి దేవభటులు వచ్చారు. కానీ ఆ భటులు ఆవిడ పుణ్యఫలాన్ని ధారబోయడం ఎలాగో తెలియక, చనిపోయిన ఆ వేశ్యాశరీరాన్ని రాజుగారి వద్దకు తీసుకొనివచ్చారు[ఆమె వ్రతం చేసిందని తెలుసు కాబట్టి]. అప్పుడు ఆవిడ శరీరం మీద నుండి గాలి ఇంద్రుని విమానం వైపు వీచి, విమానం పైకి లేచింది. సంకష్టహర చతుర్థీ వ్రతము అంతటి గొప్పది. వ్రతం చేసినవారి శవం నుండి వచ్చిన గాలికి కూడా అంతటి మహిమ ఉన్నది.

ఒకసారి నారదముని ఆ భృశుండిముని ఆశ్రమానికి వచ్చి (కైవర్తుడుగా ఉన్నప్పుడు చేసిన పాపముల వలన) మీ తల్లితండ్రులు, భార్యాసంతానాలు కుంభీపాకాది నరకాలు అనుభవిస్తున్నారని చెప్పాడు. వారిని ఉద్ధరించి ఆ నరకలోకము నుండి విముక్తి కలిగించమని చెప్పాడు. ఆ వార్త విన్న మాత్రాన భృశుండి ముని కృంగిపోయి గణేశుడ్ని ప్రార్థించగా సంకష్టహర చతుర్థీ వ్రతము యొక్క పుణ్యఫలాన్ని పితరులకు ధారపోయమని చెప్పాడు. అప్పుడు అతడు ఆ ఫలాన్ని పితరులకు ధారపోయడం వలన వారు నరకం నుండి విముక్తులై గణేశలోకానికి విచ్చేసారు. ఈ వ్రతం ఆచరించిన వారి పుణ్యఫలం గణించడము ఆదిశేషునికి కూడా సాధ్యం కాదు. ఈ వ్రత వైశిష్ట్యం తెలిపే మరొక గొప్ప కథ ఉన్నదని భృగువు సోమకాంతునికి ఇలా తెలియచేసాడు.

కృతవీర్యుని కథ

పూర్వం మహాబలపరాక్రముడు కృతవీర్యుడనే మహారాజు ఉండేవాడు. అతను సకల సద్గుణ సంపన్నుడు, ధర్మాత్ముడు. దాత, సత్యశీలుడు. ప్రతిదినము పన్నెండువేల మంది బ్రాహ్మణులకు భోజనం పెట్టే . ఆయన భార్య సుగంధవతి మహాపతివ్రత, సుగుణవతి. ఆమె కూడా భర్తలాగానే సదాచారాల మీద ప్రీతి కలిగి ఉండేది. ఈ పుణ్యదంపతులకి ఎంతకాలం గడిచినా సంతానం కలగలేదు. పుత్రసంతానం కోసం వారు చేయని వ్రతం లేదు, దానం లేదు. ఎన్ని యాగాలు చేసినా, ఎన్ని పుణ్యతీర్థాలు సేవించినా, ఫలితం లేకపోయింది. ఎంతో నిరాశ పొందిన కృతవీర్యుడు ఒకనాడు తను మంత్రిగారికి రాజ్యభారాన్ని అప్పగించి, భార్యతో

కలసి అడవికి వెళ్ళిపోయాడు. అక్కడ కఠోరదీక్షతో తపస్సు చేయటం ప్రారంభించాడు. ఇంద్రియ నిగ్రహంతో ఆహారాన్ని వదిలేసి, కేవలం గాలిని భుజిస్తూ తన తపస్సుని కొనసాగించాడు. అలా ఎన్నో సంవత్సరాలు గడిచాయి. రాజు శరీరం బక్కచిక్కిపోయింది. ఒకనాడు ఆకాశమార్గంలో సంచరిస్తున్న నారదుడు ఆ రాజు పరిస్థితిని చూసి జాలి పడి, పితృలోకానికి వెళ్ళి కృతవీర్యుడి తండ్రిని కలిసాడు. పుత్రసంతానం కోసం అతడి కొడుకు పడుతున్న బాధలను చెప్పాడు. నారదుడి ద్వారా తన కుమారుడు సంతానం లేక బాధపడుతున్నాడని తెలుసుకున్న కృతవీర్యుడి తండ్రి నిరాశ చెంది బ్రహ్మలోకానికి వెళ్ళి చతుర్ముఖుడికి నమస్కరించి "ప్రభూ! నా కుమారుడు సకల సద్గుణవంతుడు, దానశీలి, ధర్మమూర్తి. ఎన్నో యజ్ఞాల్ని, వ్రతాల్ని చేసినవాడు. ప్రజల్ని కన్నబిడ్డల్లా చూసుకునే కరుణామయుడు. అలాంటి నా కుమారుడికి పుత్రసంతానము కలగకపోవడానికి కారణము ఏమిటి? అతను ఏ పాపం చేసాడు? ఏమి చేస్తే నా పుత్రుడి పాపం తొలగిపోయి అతడికి సంతానప్రాప్తి కలుగుతుంది? దయచేసి చెప్పండి" అని దీనంగా ప్రార్థించాడు.

అప్పుడు బ్రహ్మదేవుడు కృతవీర్యుడి తండ్రితో ఇలా చెప్పాడు. "నీ కుమారుడు పూర్వజన్మలో సాముడు అనే పేరుగలవాడు. పరమదుర్మార్గుడు. వాడిని చూస్తేనే పుణ్యం నశించి, పాపం వస్తుంది. ఒకనాడు పన్నెండు మంది బ్రాహ్మణులను చంపి, వారి దగ్గరున్న సంపదల్ని దోచుకున్నాడు. ఆ రోజున తిండి తినడానికి సమయం దొరకక ఏమీ తినలేదు. దోచిన ధనంతో సాయంత్రానికి ఇంటికి చేరుకున్నాడు. ఆరోజు మాఘ బహుళ చతుర్దశి. చంద్రుడు ఉదయించే సమయానికి ఇంటికొచ్చిన సాముడు, తన కుమారుణ్ణి "గణేశా" అని పేరు పెట్టి పిలిచాడు. దోచుకొచ్చిన పదార్థాల్ని తన కొడుకుతో కలిసి తిన్నాడు. కొన్నాళ్ళకి సాముడు మరణించాడు. పరమపాపి అయినప్పటికీ మాఘ బహుళ చతుర్దశినాడు ఏమీ తినక పోవటం, సంధ్యాసమయంలో ఇంటికొచ్చి కొడుకుని “గణేశా” అని పలమార్లు పిలవటం, కొడుకుతో కలిసి గణేశుడి ప్రసాదాన్ని తినటం వల్ల అతడికి అమితమైన పుణ్యఫలం లభించింది. సంకష్టహర చతుర్థీ వ్రత దినాన మరణించినందున అతనికి గణేశలోకం ప్రాప్తించింది. కొంతకాలం గడిచాక భూలోకంలో కృతవీర్యుడనే పేరుతో నీ పుత్రుడుగా జన్మించాడు. ఈ జన్మలో ఎన్నో పుణ్యకార్యాలు చేస్తున్నప్పటికీ, గతజన్మలో సాధువులను చంపడం వలన ఈ జన్మలో సంతాన భాగ్యానికి నోచుకోలేదు. అతను చేసిన పాపం నశిస్తేనే సంతానం కలుగుతుంది" అని బ్రహ్మ చెప్పాడు. ఆ మాటలు విన్న కృతవీర్యుడి తండ్రి ఎంతో బాధపడుతూ "పితామహా! నా కుమారుడు చేసిన బ్రహ్మహత్యాపాపం శమించడానికి, దాన్ని పోగొట్టుకోవడానికి మార్గం ఏదైనా ఉంటే సూచించండి. అది ఎంత కష్టమైనదైనా సరే" అని ప్రాధేయపడ్డాడు.

అప్పుడు బ్రహ్మ "నీ కుమారుడు అత్యంత మహిమాన్వితమైనదీ, కోరిన కోరికలు తీర్చేదీ అయిన శ్రీగణేశ “సంకష్టహర చతుర్థీ వ్రతాన్ని” చేస్తే అతడు చేసిన పాపాలన్నీ నశిస్తాయి అని వ్రతవిధానం చెప్పాడు. అప్పుడు కృతవీర్యుని తండ్రి నారదుని ద్వారా ఈ విషయాన్ని తన కుమారుడికి తెలియజేసాడు. అప్పుడు ఆ వ్రతాన్ని చేసి కృతవీర్యుడు సంతానవంతుడయ్యాడు. కరడుకట్టిన ప్రారబ్ధాన్ని సైతం, కర్పూరంలా కరిగించివేసే మహిమాన్వితమైన వ్రతం ఇది. ఈ వ్రతం చేయడం వలన ఎంతో ఉన్నతమైన స్థితి పొందుతారని, వ్యాపార అభివృద్ధి జరిగి అందరికన్నా ఉన్నత స్థితిలో ఉంటారనీ, నరదృష్టి పడినా ఎట్టి పరిస్థితుల్లోనూ పతనమవ్వరనీ వ్యాసుడు అన్నాడు. ఈ వ్రతం ఆచరించిన వారు తప్పక జన్మాంతంలో గణేశుని లోకానికి వెళ్ళి ఆనందాన్ని అనుభవిస్తారు.

మంగళవారం, కృష్ణపక్ష చతుర్థి కలసివచ్చినప్పుడు, దానిని అంగారక చతుర్థి అంటారు. ఇది మరింత విశేషఫలితాన్ని ఇస్తుంది.

కథాక్షతలను స్వామివారి వద్ద ఉంచాలి.

శ్రీ సంకటనాశన గణేశ స్తోత్రము

నారద ఉవాచ:-

ప్రణమ్య శిరసా దేవం | గౌరీపుత్రం వినాయకమ్ |

భక్తావాసం స్మరేన్నిత్యం | ఆయుః కామార్థ సిద్ధయే ||

ప్రథమం వక్రతుండంచ | ఏకదంతం ద్వితీయకమ్ |

తృతీయం కృష్ణపింగాక్షం | గజవక్త్రం చతుర్థకమ్ |

లంబోదరం పంచమంచ | షష్ఠం వికట మేవచ |

సప్తమం విఘ్నరాజంచ | ధూమ్రవర్ణం తథాష్టమమ్ |

నవమం ఫాలచంద్రంచ | దశమంతు వినాయకమ్ |

ఏకాదశం గణపతిం | ద్వాదశంతు గజాననమ్ ||

ఫలశ్రుతి

ద్వాదశైతాని నామాని | త్రిసంధ్యం యః పఠేన్నరః |

న చ విఘ్నభయం తస్య | సర్వసిద్ధికరం ప్రభో ||

విద్యార్థీ లభతే విద్యాం | ధనార్థీ లభతే ధనమ్ |

పుత్రార్థీ లభతే పుత్రాన్ | మోక్షార్థీ లభతే గతిమ్ ||

జపేత్ గణపతి స్తోత్రం | షడ్భిర్మాసైః ఫలం లభేత్ |

సంవత్సరేణ సిద్ధించ | లభతే నాత్ర సంశయః ||

అష్టభ్యో బ్రాహ్మణేభ్యశ్చ | లిఖిత్వా యః సమర్పయేత్ |

తస్య విద్యా భవేత్సర్వా | గణేశస్య ప్రసాదతః ||

అర్ఘ్యములు

అస్మిన్ ఆచరిత సంకష్టహరచతుర్థీ వ్రత సంపూర్ణ ఫల సిద్ధ్యర్థం గణేశాయ అర్ఘ్యప్రదానం కరిష్యే!

గణపతికి అర్ఘ్యము (అక్షతలు, పుష్పములు, జలం చేతిలో తీసుకుని ఈ క్రింద ఇచ్చిన అర్ఘ్యాలని ఒక్కొక్కటి 4 సార్లు ఇవ్వవలెను)

1. గౌరీసుత! నమస్తేఽస్తు సర్వసిద్ధిప్రదాయక | సర్వసంకటనాశార్థం గృహాణార్ఘ్యం నమోఽస్తుతే ||

శ్రీ సంకష్టహర గణపతయే నమః ప్రథమార్ఘ్యమ్ సమర్పయామి

2. ఫాలచంద్ర నమస్తుభ్యం భక్తానాం భద్రదాయక | గంధపుష్పఫలైర్యుక్తం గృహాణార్ఘ్యం నమోఽస్తుతే ||

శ్రీ సంకష్టహర గణపతయే నమః ద్వితీయార్ఘ్యమ్ సమర్పయామి

3. తీర్థానాముత్తమం దేవి! గణేశప్రియవల్లభే | సర్వసంకటనాశార్థం గృహాణార్ఘ్యం నమోఽస్తుతే ||

శ్రీ సంకష్టహర గణపతయే నమః తృతీయార్ఘ్యమ్ సమర్పయామి

చంద్రునికి అర్ఘ్యము (బియ్యము, ఆవుపాలు కలిపి ఒక్కొక్కసారి)

1. నమః సోమాయ దేవాయ ద్విజరాజాయ పాలినే | పాహి మాం కృపయా దేవ నక్షత్రేశ నమోస్తుతే ||

శ్రీ రోహిణీ సమేత చంద్రమసే నమః ప్రథమార్ఘ్యమ్ సమర్పయామి

2. క్షీరోదార్ణవసంభూత అత్రినేత్రసముద్భవ | గృహాణార్ఘ్యం మయా దత్తం రోహిణ్యా సహిత ప్రభో ||

శ్రీ రోహిణీ సమేత చంద్రమసే నమః ద్వితీయార్ఘ్యమ్ సమర్పయామి

3. నమస్తే రోహిణీకాంత సుధారూప నిశాకర | గృహాణార్ఘ్యం మయా దత్తం రమానుజ నమోస్తుతే ||

శ్రీ రోహిణీ సమేత చంద్రమసే నమః తృతీయార్ఘ్యమ్ సమర్పయామి

పునః పూజాం కరిష్యే

ఛత్రమాచ్ఛాదయామి. చామరం వీజయామి. నృత్యం దర్శయామి. గీతం శ్రావయామి. ఆందోళికానారోహయామి. అశ్వానారోహయామి. గజానారోహయామి. సమస్త రాజోపచార, దేవోపచార, భక్ష్యోపచార, శక్ష్యోపచార, మంత్రోపచార, తంత్రోపచార పూజాః సమర్పయామి. అనయా ధ్యానావాహనాది షోడశోపచార పూజయా భగవాన్ సర్వాత్మకః శ్రీమహాగణాధిపతి స్సుప్రీతస్సుప్రసన్నో వరదోభూత్వా, ఉత్తరే శుభకర్మణ్యవిఘ్నమస్తు ఇతి భవంతో బ్రువంతు | ఉత్తరే శుభకర్మణి అవిఘ్నమస్తు ||

పుష్పాక్షత ప్రసాదము

మంత్రం - ఓం సహస్రపరమా దేవీశతమూలా శతాంకురా | సర్వగం హరతు మేపాపం దూర్వాదుస్వప్న నాశనీ ||

శ్రీ సంకష్టహర గణపతి ప్రసాదం శిరసా గృహ్ణామి ||

ఉద్వాసనము

మంత్రం - ఓం యజ్ఞేన యజ్ఞమయజంత దేవాస్తాని ధర్మాణి ప్రథమాన్యాసన్ తేహనాకం మహిమానస్సచంతే యత్రపూర్వే సాధ్యాస్సంతి దేవాః

శ్లో || గచ్ఛ గచ్ఛ సురశ్రేష్ఠ స్వస్థానం పరమేశ్వర | యత్ర బ్రహ్మాదయో దేవాస్తత్ర గచ్ఛ గణాధిప ||

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః యథాస్థానం ప్రవేశయామి || శోభనార్థే క్షేమాయ పునరాగమనాయ చ ||

క్షమాప్రార్థన

శ్లో || యస్యస్మృత్యాచ నామోక్త్యా తపః పూజాక్రియాదిషు | న్యూనం సంపూర్ణతాం యాతిసద్యో వందే గణాధిపమ్ ||

మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం గణాధిప | యత్పూజితం మయాదేవ పరిపూర్ణం తదస్తు తే || ఓం శాన్తిః శాన్తిః శాన్తిః ||

పూజా కాలే మధ్యే మంత్ర-తంత్ర-స్వర-వర్ణ న్యూనాతిరిక్త లోప దోష ప్రాయశ్చితార్థం నామత్రయ మహామంత్ర జపం కరిష్యే ||

ఓం అచ్యుతాయ నమః | ఓం అనంతాయ నమః | ఓం గోవిందాయ నమః || (3 సార్లు) ఓం అచ్యుతానంత గోవిందేభ్యో నమో నమః ||